### అమరావతికి రండి

# అవకాశాలిస్తాం

### జన్మభూమికి సేవలందించండి

## ఎఐఐఎంఎస్ శంకుస్థాపన సభలో ఎన్నారైలకు సిఎం చంద్రబాబు పిలుపు

**విజయవాడ, సెప్టెంబర్7 ప్రభాతవార్త:** ఇన్నేళ్లుగా ఇక్కడ పనిచేసే అవకాశాలు లేక హైదరాబాద్‌కో, ఢిల్లీకో, అమెరికాకో వెళ్లారని, ఇప్పుడు ప్రపంచంలో ఉండే తెలుగువారంతా వచ్చి పనిచేసే అవకాశం అమరావతిలో కల్పిస్తాం రండి అని సిఎం చంద్రబాబునాయుడు ప్రవాసాంధ్రులకు పిలుపునిచ్చారు. ఇప్పుడు నవ్యాంధ్ర రాజధాని అమరావతిలో అద్భుత అవకాశాలు వస్తునా న్నయని, ప్రపంచస్థాయి వైద్య సంస్థలు ఏర్పాటవుతున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. గురువారం విజయవాడలోని ఓ కన్వెన్షన్ హాలు నుంచి ఆయన ఇబ్రహీంపట్నంలో ప్రవాసాంధ్రులు నిర్మించనున్న అమరావతి అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎఐఎంఎస్)ను రిమోట్ కంట్రోల్‌తో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో అధునాతన వైద్యానికి, అత్యవసర వైద్యానికి, అన్ని రకాల చికిత్సలకు అమెరికానుంచే రోగులు అమరావతికి వచ్చి చికిత్స చేయించుకుంటారని అన్నారు. రాజధాని అమరావతికి 13వైద్య కళాశాలలు ఉంటాయని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో కూడా ఇన్ని మెడికల్ కాలేజీలు లేవనానరు. విజయవాడ, గుంటూరులో రెండు ప్రభుత్వ మెడికల్ కాలేజీలున్నాయని చెప్పారు. ఎఐఎంఎస్ మరో రెండేళ్లలో 300పడకలతోను, ఆతరువాత 400బెడ్స్‌తో ఆస్పత్రి నిర్మాణం దశలవారీగా పూర్తి చేస్తారని, 4సెంటర్లలో ఒక

≫2



# అవకాశాలిస్తాం

≫ శాటిలైట్ ఆస్పత్రిని పెట్టుకుని అక్కడి నుంచి రోగులను ప్రధాన ఆస్పత్రికి పంపించే కార్యక్రమం రూపొందించారని చంద్రబాబు అన్నారు. అమెరికాలో ఉండే విద్యా ఫలాలను ఇక్కడికి తెస్తున్నారని, ఉత్తమ పద్ధతులను కూడా తీసుకురావాలని పిలుపునిచ్చారు. రానున్న కాలంలో అమెరికా వాళ్లే అమరావతి వచ్చి వైద్యం చేయించుకునే రోజు వస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మంత్రులు కామినేని శ్రీనివాస్, దేవినేని ఉమామహేశ్వరరావు, అకిలప్రియ, ఎంపి కేశినేని నాని, మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నన్నపనేని రాజకుమారి, ఎఐఎంఎస్ ఛైర్మన్ గొర్రెపాటి నవనీత కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గురువారం విజయవాడలో ఎఐఎంఎస్ సభలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు